

ప్రజా న్యూస్

— నెట్‌వర్క్ —

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక



సంపుటి :01,సంచిక : 190,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,శనివారం, తేదీ : 14-11-2026

PUBLISHED BY HYDERABAD : Circulation Areas:TELANGANA & ANDHRA PRADESH

రూ.20 వసూలు చేసినందుకు రూ.13,000 ఫైన్..

రైల్వే పార్కింగ్ సిబ్బందికి బుద్ధి చెప్పిన వినియోగదారుల కమిషన్


- తమిళనాడులోని రాజపాళయం రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకున్న ఘటన
- డ్రాప్-ఆఫ్ లేన్‌లో ఉన్న వాహనం నుంచి అక్రమంగా రూ.20 వసూలు
- బాధితుడికి రూ.13 వేల నష్టపరిహారం చెల్లించాలని కమిషన్ ఆదేశం
- పార్కింగ్ స్థలం దాటి రోడ్డపై వసూళ్లు చేయడం చట్టవిరుద్ధమని స్పష్టీకరణ
- ఉచిత సమయం నిబంధనలను ఉల్లంఘించినందుకు ఫోరం ఆగ్రహం



ఢిల్లి : రైల్వే స్టేషన్ వద్ద కుటుంబ సభ్యులను పికప్ చేసుకునేందుకు వెళ్లిన ఓ యువకుడి నుంచి అక్రమంగా రూ.20 పార్కింగ్ రుసుము వసూలు చేసిన వ్యవహారంలో రైల్వే శాఖ, పార్కింగ్ కాంట్రాక్టర్‌కు తమిళనాడు వినియోగదారుల కమిషన్ భారీ షాక్ ఇచ్చింది. బాధితుడి నుంచి తీసుకున్న రూ.20 రీఫండ్ చేయడంతో పాటు, అతనికి కలిగించిన మానసిక వేదనకు రూ.10,000, న్యాయ పోరాటం ఖర్చుల కింద మరో రూ.3,000 కలిపి మొత్తం రూ.13,000 పరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. గతేడాది డిసెంబర్ 20న తమిళనాడులోని రాజపాళయం రైల్వే స్టేషన్‌కు (దక్షిణ రైల్వే, మధురై డివిజన్) ఓ న్యాయ విద్యార్థి తన వృద్ధ తల్లిదండ్రులు, తాతామామ్మలను పికప్ చేసుకునేందుకు కారులో వెళ్లాడు. అతను తన కారు ఇంజిన్ ఆపకుండా, ట్రాఫిక్‌కు అనుగుణంగా కేటాయించిన డ్రాప్-ఆఫ్ (సర్యులేషన్) ఏరియాలోనే ముందుకు కదులుతూ ఉన్నాడు. అసలు వాహనాన్ని ఎక్కడా నిలపలేదు, పార్కింగ్ స్థలంలోకి కూడా తీసుకెళ్లలేదు. అయినప్పటికీ, పార్కింగ్ కాంట్రాక్టర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు అతడిని అడ్డుకుని, నిబంధనలకు విరుద్ధంగా '6 నిమిషాల రూల్' పేరుతో రూ.20 చెల్లించాలని డిమాండ్ చేశారు. మిగతా..2లో

ఎల్‌నినోతో హెల్త్ ఎమర్జెన్సీ..

భారత్‌కు డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక



- ఎల్‌నినో ప్రభావంతో ఆరోగ్య ముప్పులు పెరిగే అవకాశముందన్న డబ్ల్యూహెచ్ఓ
- అత్యున్నత స్థాయి అత్యవసర స్పందనను ప్రారంభించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ
- భారత్‌ను హైరిస్క్ దేశంగా గుర్తించి అప్రమత్తం చేసిన వైనం
- వడగాలులు, డెంగీ, మలేరియా, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు, పోషకాహార లోపం ప్రధాన ప్రమాదాలు

మన దేశాన్ని అర్థం చేసుకోవడానికి

యోగా ఒక ప్రధాన మార్గంగా మారింది

> భారతదేశాన్ని అర్థం చేసుకోవడానికి యోగా ఒక ప్రధాన మార్గంగా మారిందని, అనేక రాజవంశాలు దీనికి పూర్తిగా అంకితమయ్యాయని ప్రధాని మోదీ తెలిపారు.



హైదరాబాద్: భారత్ తీసుకున్న చొరవ కారణంగా యోగా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాను విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు విందు సమయాల్లో ప్రజలు యోగా గురించే తనతో ఎక్కువగా మాట్లాడతారని ప్రధాని వివరించారు. భారతదేశాన్ని అర్థం చేసుకోవడానికి యోగ ఒక ప్రధాన మార్గంగా మారిందని, అనేక రాజవంశాలు దీనికి పూర్తిగా అంకితమయ్యాయని ఆయన తెలిపారు. కర్ణాటకలోని స్వామి వివేకానంద యోగ అనుసంధాన సంస్థ ప్రధాన కార్యాలయం ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. కేరళంలోని తిరువనంతపురంలో ఎస్-వ్యాస ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మోదీ, యోగాకు సంబంధించిన అనేకమంది గురువులకు కర్ణాటక జన్మనిచ్చిందని అన్నారు. దివంగత కన్నడ నటుడు దాక్టర్ రాజ్‌కుమార్ ఒక గొప్ప యోగాసాధకుడని మోదీ గుర్తుచేశారు. "నేను స్వయంగా యోగా సాధకుడిని. యోగా వల్ల ఇలాంటి లాభాలు ఉంటాయని నేను వారికి వివరించినప్పుడు, వారు ఎన్నో ప్రశ్నలు అడుగుతుంటారు. మిగతా..2లో

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములు అమ్ముతుంటే చూస్తూ ఊరుకోం



- కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల వేలానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నా
- 3.15 ఎకరాల స్థలం వేలాన్ని నిరసిస్తూ స్థానికులతో కలిసి ఆందోళన
- ధర్నాలో పాల్గొన్న హరీశ్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- నిరసనకు మద్దతు ప్రకటించిన వామపక్ష పార్టీలు

హైదరాబాద్: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములను వేలం వేయాలన్న

హైదరాబాద్ నుంచే 40 శాతం ఆదాయం వస్తోంది..

ఇది తీవ్రమైన అసమతుల్యత

- హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన భారత్ సమ్మిట్ 2026
- అభివృద్ధి కేంద్రీకృతం కావడం తీవ్ర అసమతుల్యతకు నిదర్శనమన్న మహేశ్ కుమార్ గౌడ్
- ఆదిలాబాద్, ములుగు, నారాయణపేట వంటి జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పాలని పిలుపు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే సమాన అభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసమని, కానీ ప్రస్తుతం రాష్ట్ర ఆదాయంలో సుమారు 40 శాతం కేవలం హైదరాబాద్ నగరం నుంచే వస్తుండటం తీవ్రమైన అసమతుల్యతకు నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ప్రారంభమైన 'భారత్ సమ్మిట్-2026' సదస్సులో భాగంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ - ఎకనామిక్ జస్టిస్' చర్చాగోష్ఠిలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే అభివృద్ధి కేవలం రాజధాని నగరానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆదిలాబాద్, ములుగు, నారాయణపేట వంటి వెనుకబడిన జిల్లాల్లోనూ పరిశ్రమలు భారీగా ఏర్పాటు కావాలని, అప్పుడే సమగ్ర ఆర్థిక న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మిగతా..2లో

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు

నీటి మళ్లింపుపై విచారణ జరపాలి



- ఫామ్‌హౌస్‌కు కెనాల్ ఉందా? లేదా? అనే అంశంపై బీఆర్ఎస్ స్పష్టతనివ్వాలన్న కవిత
- గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతితో తనకు ఎలాంటి సంబంధం లేదని వ్యాఖ్య
- సిద్ధిపేటలో బీఆర్ఎస్ కార్యాలయానికి భూమిపూజ చేసిన కవిత దంపతులు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఈరోజు సిద్దిపేట జిల్లా పర్యటనకు వచ్చిన కవిత, తన భర్తతో కలిసి పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ప్రత్యేకంగా కెనాల్ ఉందా లేదా అనే విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్పష్టం చేయాలని కవిత ప్రశ్నించారు. మౌనంగా ఉన్నంత మాత్రాన నిజాలు అబద్ధాలు కావని ఆమె పేర్కొన్నారు. మిగతా..2లో

ఏపీ అడవుల నుంచి తెలంగాణలోకి ప్రవేశించిన పెద్దపులి..

సరిహద్దు గ్రామాల్లో భయాందోళన



- ఏపీ నుంచి తెలంగాణలోని అశ్వారావుపేట అటవీ ప్రాంతంలోకి ప్రవేశించిన పెద్దపులి
- రేడియో కాలర్ జీపీఎస్ సిగ్నల్స్ ఆధారంగా పులి కదలికలను ట్రాక్ చేస్తున్న అధికారులు
- తెలంగాణలోకి రాకముందు ఏపీలోని వేలేరుపాడు మండలంలో నాలుగు ఆవులను చంపిన పులి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాంతం నుంచి ఓ పెద్దపులి సరిహద్దు దాటి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోకి ప్రవేశించింది. ఆహారం కోసం అన్వేషిస్తూ వచ్చిన ఈ పెద్దపులి సంచారంతో సరిహద్దు గ్రామాలు, మిగతా..2లో

అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం



రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన పొన్నం ప్రభాకర్

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని విమర్శ

కాంగ్రెస్‌కు హామీలు ఇవ్వడమే కాకుండా అమలు చేసే సత్తా ఉందని స్పష్టీకరణ

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తెలంగాణ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా స్పందించిన ఆయన, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్‌కు లేదంటూ ఘాటుగా బదులిచ్చారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఘన చరిత్ర గాంధీ కుటుంబానిదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. మిగతా..2లో

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సీఎం చంద్రబాబుపై

మండిపడ్డ వైఎస్ షర్మిల



- రాష్ట్రంలో ఫీజు బకాయిలు రూ.6,400 కోట్లు దాటాయన్న షర్మిల
- అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో క్లియర్ చేస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్న
- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్

అమరావతిలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయండి..

ఆర్పీఎస్జీ గ్రూప్ ను కోరిన మంత్రి లోకేశ్

- ఆర్పీఎస్జీ గ్రూప్ ఎండీ శాశ్వత్ గోయెంకాతో మంత్రి లోకేశ్ భేటీ
- అమరావతిలో స్పోర్ట్స్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటుకు విజ్ఞప్తి
- మంగళగిరిలో గార్మెంట్స్ తయారీ కేంద్రం స్థాపించాలని ప్రతిపాదన
- విశాఖ తిరుపతిలలో ఐటీ విస్తరణపై దృష్టి సారించాలని సూచన
- ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామన్న శాశ్వత్ గోయెంకా



ప్రముఖ పారిశ్రామిక సంస్థ ఆర్పీఎస్జీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శాశ్వత్ గోయెంకాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నంలో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడుల విస్తరణ, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుపై వారు విస్తృతంగా చర్చించారు. వివిధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ కల్పిస్తున్న అనుకూలతలను వివరిస్తూ, రాష్ట్రంలో మరిన్ని యూనిట్లు నెలకొల్పాల్సిందిగా ఆర్పీఎస్జీ గ్రూప్‌ను మంత్రి ఆహ్వానించారు. ఆర్పీఎస్జీ గ్రూప్‌నకు చెందిన లగ్జరీ లైఫ్ స్టైల్ బ్రాండ్ 'ఎఫ్ఎస్పీ డిజైన్ ప్రైవేట్ లిమిటెడ్' ద్వారా లగ్జరీ అపెరల్, బ్రైడల్ కౌచర్, ప్రీమియం రెడీ-టు-వేర్ గార్మెంట్స్ రంగానికి సంబంధించి సోర్సింగ్, తయారీ, డిజైన్ కేంద్రాన్ని మంగళగిరిలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ కోరారు. సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత రౌండ్-ది-క్లాక్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడంతో పాటు విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో కార్యకలాపాలు ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. మిగతా..2లో

హైదరాబాద్‌ను మించేలా

అమరావతిని నిర్మిస్తాం



> గతంలో హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేశామని, ఇప్పుడు దాన్ని మించేలా నవ్యాంధ్ర రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

అమరావతి : "సమర్థ, సుస్థిర నాయకత్వం ఉంటే ఎలాంటి అద్భుతాలైనా సృష్టించవచ్చు. ప్రజలకు మంచి చేస్తే వారే మనల్ని ఆశీర్వదిస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న సానుకూల వాతావరణం వల్లే పారిశ్రామికవేత్తల్లో నమ్మకం ఏర్పడి పెట్టుబడులతో ముందుకొస్తున్నారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గతంలో హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేశామని, ఇప్పుడు దాన్ని మించేలా నవ్యాంధ్ర రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సీఎం చంద్రబాబుపై మండిపడ్డ వైఎస్ షర్మిల

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఈ పథకం నిర్వీర్యమైపోయిందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. వైఎస్సార్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పేదవాడి చదువుకు పండుగలా ఉండేదని గుర్తుచేశారు. నేడు చంద్రబాబు పాలనలో అదే పథకం వేల కోట్ల బకాయిలతో చదువంటేనే దండుగగా మారిపోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఈ పథకం బకాయిలు రూ.6,400 కోట్లు దాటిపోయాయని, అందులో గత మూడేళ్లలోనే రూ.6,000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని షర్మిల దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్ని బకాయిలు క్లియర్ చేస్తామని, నేరుగా కాలేజీల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అని ఆమె నిలదీశారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు దక్కక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని భారీ ప్రచారాలు చేసుకుంటూ, మరోవైపు పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెంచుకుంటూ పోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఏపీ అడవుల నుంచి తెలంగాణలోకి ప్రవేశించిన పెద్దపులి..
సరిహద్దు గ్రామాల్లో భయాందోళన

గిరిజన తండాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఈ పులికి గతంలోనే రేడియో కాలర్ (జీపీఎస్ ట్రాకర్) అమర్చడంతో దాని కదలికలను అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. ఏపీలోని ఏలూరు జిల్లా అటవీ ప్రాంతం నుంచి బయలుదేరిన ఈ పులి... కవాడిగుండ్ల, చెన్నపురం, బచ్చువారిగూడెం అటవీ ప్రాంతాల మీదుగా గాండ్లగూడెం పరిసరాల్లోకి చేరుకున్నట్లు గుర్తించారు. "పులి తెలంగాణ అటవీ ప్రాంతంలోకి వచ్చినట్లు ఏపీ అధికారులు సమాచారం ఇచ్చారని ఫారెస్టు రేంజర్ మురళీకృష్ణ తెలిపారు." తెలంగాణలోకి అడుగుపెట్టడానికి ముందు ఏపీలోని వేలేరుపాడు మండలంలో ఈ పులి నాలుగు ఆవులను హతమార్చినట్లు అధికారులు వెల్లడించారు. పులి సంచారం దృష్ట్యా తెలంగాణ అటవీశాఖ అశ్వారావుపేట మండలంలో హై అలర్ట్ ప్రకటించింది. గొల్లమడుగు, కవాడిగుండ్ల, హెచ్.వారిగూడెం తదితర ప్రాంతాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను రంగంలోకి దించి పెట్రోలింగ్ ముమ్మరం చేసింది. పశువుల కాపరులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, చీకటి పడిన తర్వాత ఎవరూ ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని మైకుల ద్వారా దండోరా వేయిస్తూ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా రక్షణ చర్యలు చేపడుతూనే, పులిని తిరిగి దట్టమైన అటవీ ప్రాంతంలోకి మళ్లించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.

హైదరాబాద్ నుంచే 40 శాతం ఆదాయం వస్తోంది..
ఇది తీవ్రమైన అసమతుల్యత: మహేశ్ కుమార్ గౌడ్

గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ఆదాయ వనరులు రాష్ట్రమంతటా విస్తరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాంతాల వారీగా ఉన్న వ్యత్యాసాలను తొలగించి, సమతుల్య అభివృద్ధి సాధించడమే తెలంగాణ అసలైన లక్ష్యమని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ భారత్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రగతి, ఆర్థిక న్యాయంపై పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపుపై విచారణ జరపాలి: కవిత డిమాండ్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతితో తనకు ఎలాంటి సంబంధం లేదని ఈ సందర్భంగా ఆమె తేల్చిచెప్పారు. ప్రజల తరపున తప్పులను ఎత్తిచూపుతూ ప్రశ్నిస్తుంటే, తనపై ఎదురుదాడి చేయడం సరైంది కాదన్నారు. తన వ్యక్తిగత ఆస్తులకు సంబంధించి వస్తున్న విమర్శలపై స్పందిస్తూ కవిత తీవ్రస్థాయిలో సవాల్ విసిరారు. "నేను.. నా అఫిడవిట్‌లో చూపినదానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా.. ప్రజలకు రాసిస్తా" అని ఆమె స్పష్టం చేశారు.

అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం

"పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్ అయినా ఇచ్చారా?" అంటూ కేటీఆర్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రూప్-1 నోటిఫికేషన్ ఇవ్వడమే కాకుండా, పకడ్బందీగా పరీక్షలు కూడా నిర్వహించిందని వివరించారు. కాంగ్రెస్‌కు హామీలు ఇవ్వడమే కాదు.. వాటిని అమలు చేసే సత్తా కూడా ఉందని స్పష్టం చేశారు. అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడటం వింతగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫార్ములా ఈ రేస్ వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లు, అసైన్డ్ భూముల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలకు కేటీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నేరెళ్లలో దళితులపై దాడులు, ఖమ్మంలో రైతులకు సంకెళ్లు వేయడం, మల్లన్నసాగర్ నిర్వాసితులపై లాఠీఛార్జ్ వంటి ఘటనలు బీఆర్ఎస్ పాలన వైఫల్యాలకు నిదర్శనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

రూ.20 వసూలు చేసినందుకు రూ.13,000 ఫైన్.. రైల్వే
పార్కింగ్ సిబ్బందికి బుద్ధి చెప్పిన వినియోగదారుల కమిషన్

డబ్బులు ఇచ్చేందుకు నిరాకరిస్తే రైల్వే చట్టం సెక్షన్ 159 కింద రూ.500 జరిమానా విధిస్తామని బెదిరించారు. వారిలో ఒకరు దక్షిణ రైల్వే లోగో ఉన్న గుర్తింపు కార్డు చూపించడంతో, ఒత్తిడికి గురైన సదరు విద్యార్థి రూ.20 చెల్లించి రసీదు తీసుకున్నాడు. తన కుటుంబ సభ్యుల ముందే సిబ్బంది హేళన చేస్తూ మాట్లాడారని, బహిరంగంగా అవమానించారని ఆరోపిస్తూ బాధితుడు వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కమిషన్ బెంచ్ (ప్రెసిడెంట్ ఎస్.జె. చక్రవర్తి, సభ్యురాలు ఎం. ముత్తులక్ష్మి) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్కింగ్ కాంట్రాక్టర్ పరిధి కేవలం కేటాయించిన పార్కింగ్ స్థలానికి మాత్రమే పరిమితమని, పబ్లిక్ రోడ్లు లేదా డ్రాప్-ఆఫ్ లేన్లలోకి రాదని స్పష్టం చేసింది. దక్షిణ రైల్వే నిబంధనల ప్రకారం డ్రాప్-ఆఫ్ జోన్‌లో ప్రయాణికులను దింపేందుకు లేదా ఎక్కించుకునేందుకు 6 నిమిషాల వరకు ఉచిత సమయం ఉంటుందని, ఆ సమయంలో వాహనాల నుంచి రుసుము వసూలు చేసే హక్కు కాంట్రాక్టర్‌కు లేదని పేర్కొంది. కారును పార్క్ చేయనప్పుడు ఫీజు డిమాండ్ చేయడం వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం 'అన్యాయమైన వ్యాపార పద్ధతి' అని తేల్చింది. వాహనం ఎంట్రీ, ఎగ్జిట్ సమయాలను సరిచూడకుండా మాన్యువల్‌గా డబ్బులు వసూలు చేయడం నిబంధనల ఉల్లంఘనే అని పేర్కొంటూ.. రైల్వే అధికారులు, కాంట్రాక్టర్ ఆరు వారాల్లోగా బాధితుడికి పరిహారం చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

పెరుగుతున్న డయాబెటిస్ ముప్పు! ఈ లక్షణాలు కనిపిస్తే ముందే జాగ్రత్త పడాల్సిందే

మారుతున్న జీవనశైలి కారణంగా ఇటీవల కాలంలో మధుమేహ ముప్పు పెరుగుతోంది. లక్షణాలు కనిపించకపోయినా వ్యాధి ఉండే అవకాశం ఉంటుందని, ముందస్తు గుర్తింపుతో అద్భుతట్ట వేయొచ్చని వైద్యులు చెబుతున్నారు. ఉరుకుల పరుగుల జీవితం, గంటల తరబడి కూర్చుని పనిచేయడం, శారీరక శ్రమ తగ్గిపోవడం, ఆహారపు అలవాట్లలో మార్పులు వెరసి నగర జీవనశైలిలో మధుమేహం (డయాబెటిస్) ముప్పు పెరుగుతోంది. ఒకప్పుడు వయసు పైబడిన వారిలోనే ఎక్కువగా కనిపించే ఈ వ్యాధి, ఇప్పుడు యువతను సైతం వేధిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరాల్లో ఐటీ, కార్పొరేట్ ఉద్యోగాలు, పని ఒత్తిడి, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటి అంశాలు మధుమేహానికి దారితీసే ప్రమాద కారకాలుగా మారుతున్నాయి. వ్యాధి లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవడంతో చాలామంది తమకు మధుమేహం ఉన్న విషయాన్ని ఆలస్యంగా గుర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, సరైన చికిత్సపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో మధుమేహం వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కిమ్స్ కొండాపూర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కృష్ణారెడ్డి తాడూరి పలు కీలక సూచనలు చేస్తున్నారు.

ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త పడాల్సిందే

ఏటా నవంబర్ 14న ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాది 2026-27 ప్రచార థీమ్ 'ఎర్లీ యాక్షన్ ఆన్ డయాబెటిస్' (మధుమేహంపై ముందస్తు చర్యలు). వ్యాధిని తొలిదశలోనే గుర్తించడం, మధుమేహం వచ్చే ప్రమాదాన్ని తగ్గించడం, సకాలంలో వైద్య సేవలు పొందడం ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశం. మధుమేహం వచ్చినప్పుడు శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అధిక దాహం, తరచూ మూత్ర విసర్జన, ఆకలి ఎక్కువగా వేయడం, కారణం లేకుండా బరువు తగ్గడం, అలసట, చూపు మసకబారడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అయితే టైప్-2 మధుమేహం చాలాసార్లు ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండానే నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. అందువల్ల కుటుంబంలో మధుమేహ చరిత్ర ఉన్నవారు, అధిక బరువు ఉన్నవారు, శారీరక శ్రమ తక్కువగా చేసేవారు, రక్తపోటు సమస్య ఉన్నవారు క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర పరీక్షలు చేయించుకోవాలి.

హైదరాబాద్‌ను మించేలా అమరావతిని నిర్మిస్తాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి



"ప్రపంచంలోనే ప్రత్యేక నగరంగా అత్యాధునిక రహదారులు, ప్రభుత్వ భవనాలు, పర్యావరణ హిత (గ్రీన్ గ్రోత్) నిర్మాణాలతో అమరావతి రూపుదిద్దుకుంటోంది. 2027 ఫిబ్రవరి 3న అమరావతి నుంచి దేశంలోనే తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఆవిష్కరించబోతున్నాం. దేశానికి అవసరమైన క్వాంటమ్ కంప్యూటర్లను ఇక్కడి నుంచే ఉత్పత్తి చేస్తాం" అని వెల్లడించారు. మరోవైపు, విశాఖపట్నాన్ని ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, 2028 నాటికి విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ఎలాంటి ఆటంకాలు లేవని, సోలార్ విద్యుత్ వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. పీ4 నినాదంతో పేదరిక నిర్మూలన: సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు 'పీ3' (పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్) నుంచి 'పీ4' కార్యక్రమానికి శ్రీకారం చుట్టం అని సీఎం చంద్రబాబు వివరించారు. కేవలం కుటుంబానికే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడాలన్నారు. పేదల బాగు కోసం 'మార్గదర్శి - బంగారు కుటుంబం' నినాదం తీసుకు వచ్చామన్నారు. అట్టడుగున ఉన్న పేదలకు సంపన్న కుటుంబాలు తోడ్పాటు అందించాలని అన్నారు. 'హెల్త్, వెల్త్, హ్యాపీ' ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఓపీ జిందాల్ యూనివర్సిటీ నివేదిక ప్రకారం తలసరి ఆదాయంలో రాష్ట్రం 13వ స్థానంలో ఉన్నప్పటికీ, జీవన ప్రమాణాల్లో దేశంలో రెండో స్థానంలో నిలిచిందని చంద్రబాబు వివరించారు. బిల్‌గేట్స్‌తో నాటి జ్ఞాపకాలు: సాంకేతిక మార్పులను అందిపుచ్చుకోవడంలో నైపుణ్యం కలిగిన భారత యువత ముందుందని, ప్రపంచంలోని దిగ్గజ ఐటీ కంపెనీలకు భారత సంతతి వ్యక్తులే నాయకత్వం వహిస్తుండటం గర్వకారణమని చంద్రబాబు అన్నారు. ఏఐ రాకతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు అక్కర్లేదని, అది మరిన్ని కొత్త ప్రత్యామ్నాయాలను సృష్టిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. "గతంలో రాజకీయ నాయకులతో మాట్లాడటానికి బిల్‌గేట్స్ ఆసక్తి చూపేవారు కాదు. వారాల తరబడి ప్రయత్నించగా, కేవలం 10 నిమిషాలు సమయం ఇచ్చారు. కానీ, నాతో 45 నిమిషాల పాటు మాట్లాడారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పుకున్నారు.. గేమ్‌ఛేంజర్‌గా మారింది" అని చంద్రబాబు వివరించారు.

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములు అమ్ముతుంటే చూస్తూ ఊరుకోం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నిరసనకు సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా మద్దతు ప్రకటించాయి. కూకట్‌పల్లిలో ప్రజావసరాల కోసం కేటాయించిన 3.15 ఎకరాల ట్రక్ పార్క్ స్థలాన్ని ఈ నెల 27న ప్రభుత్వం వేలం వేసేందుకు సన్నాహాలు చేస్తుండటంతో ఈ నిరసన మొదలైంది. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందలతో కలిసి హరీశ్ రావు ట్రక్ పార్క్ స్థలాన్ని పరిశీలించి, స్థానిక ప్రజలతో మాట్లాడారు. భూముల వేలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ట్రక్ పార్క్ భూములు అమ్మితే ఊరుకోం. భూములు అమ్మడమే ప్రభుత్వ పనా? ఎక్కడ భూమి కనబడినా అమ్ముడేనా? రేవంత్ రెడ్డి పాలన కాకుండా.. రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇంచు భూమి కూడా అమ్మబోమని చెప్పారు. ఇప్పుడు భూములు అమ్మడమే పనిగా పెట్టుకున్నారు. కాప్రా, అమీన్‌పూర్‌లలో కూడా ప్రభుత్వ స్థలాలను విక్రయిస్తున్నారు" అని ఆయన మండిపడ్డారు. గతంలో 2013లోనూ ఇదే భూమిని విక్రయించేందుకు ప్రయత్నించినప్పుడు రాజకీయ పక్షాలన్నీ ఏకమై అడ్డుకున్నాయని నేతలు పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే స్థలాలను వ్యాపార ప్రయోజనాల కోసం అమ్మడం సరికాదని, ప్రభుత్వం వెంటనే ఈ వేలాన్ని విరమించుకోవాలని నేతలు డిమాండ్ చేశారు.



అమరావతిలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయండి.. ఆర్పీఎస్జీ గ్రూప్ ను కోరిన మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

ఐటీ రంగంపై చర్చిస్తూ, ఆర్పీఎస్జీ అనుబంధ సంస్థ 'ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్' కార్యకలాపాలను విజయవాడలో మరింత విస్తరించాలని మంత్రి లోకేశ్ సూచించారు. దీంతో పాటు విశాఖపట్నం లేదా తిరుపతి నగరాల్లో కొత్త ఐటీ కార్యాలయాలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. క్రీడారంగం అభివృద్ధికి సంబంధించి కూడా కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ఆర్పీఎస్జీ ఆధ్వర్యంలో అమరావతిలో ప్రత్యేక సౌకర్యాలతో కూడిన 'స్పోర్ట్స్ ట్రైనింగ్ అకాడమీ'ని ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. సంస్థకు చెందిన ఫ్రాంచైజీ వ్యవస్థలైన లక్నో సూపర్ జెయింట్స్, దర్బన్ సూపర్ జెయింట్స్ ఎకోసిస్టమ్‌కు క్షేత్రస్థాయి నుంచి ప్రతిభను ఎంపిక చేయడానికి ఆంధ్ర ప్రీమియర్ లీగ్ లో స్థానిక జట్టును బరిలోకి దింపే అవకాశాలను పరిశీలించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతిభావంతులైన గ్రామీణ యువతను గుర్తించి ప్రోత్సహించడానికి, గ్రామ స్థాయి నుంచి ప్రొఫెషనల్ స్థాయి వరకు తీర్చిదిద్దేందుకు పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ భాగస్వామ్య నమూనాను రూపొందించాల్సిందిగా మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఆర్పీఎస్జీ ఎండీ శాశ్వత్ గోయెంకా మాట్లాడుతూ... తమ సంస్థ ఇప్పటికే ఏపీలో పలు వ్యాపార కార్యకలాపాలు సాగిస్తోందని వివరించారు. ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కార్యాలయం విజయవాడలోని మేధా ఐటీ టవర్‌లో సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. అలాగే స్పెన్సర్స్ రిటైల్ ద్వారా విజయవాడ, విశాఖపట్నం వంటి కీలక నగరాల్లో హైపర్‌మార్కెట్లు, సూపర్‌మార్కెట్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత సీఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, రాష్ట్రంలో రూ.3,286 కోట్ల భారీ పెట్టుబడితో 349.8 మెగావాట్ల విండ్ ఎనర్జీ ప్రాజెక్టును వేగంగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన తాజా ప్రతిపాదనలను నిశితంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని శాశ్వత్ గోయెంకా వెల్లడించారు.

డిక్సన్ టెక్నాలజీస్ విస్తరణ: తిరుపతిలో మరో రూ.700 కోట్లు

ఈ సదస్సులో డిక్సన్ టెక్నాలజీస్ ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పంకజ్ శర్మతో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం తిరుపతి ఈఎంసీ-2 లో కొత్తగా రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు పంకజ్ శర్మ సుముఖత వ్యక్తం చేశారు. దీని ద్వారా 2,300 మందికి ఉపాధి లభించనుంది. భారతదేశంలోనే అతిపెద్ద ఎల్ఈడీ టీవీ ప్లాంట్ కలిగిన డిక్సన్ సంస్థ.. తిరుపతి, కొప్పర్తిలలో కార్యకలాపాలు విస్తరిస్తుండటంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. డిక్సన్-ఇన్వెంటెక్ జేవీ కింద ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, సర్వర్ల తయారీ యూనిట్లను ఏపీలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే కడప జిల్లా కొప్పర్తిలో సీపీ ప్లస్ యూనిట్‌ను రూ.450 కోట్లతో విస్తరిస్తున్నామని, దీనికి ఇప్పటికే ఎస్ఐపీబీ ఆమోదం లభించిందని పంకజ్ శర్మ తెలిపారు.

సాగర్ డిఫెన్స్‌తో భేటీ: జువ్వలదిన్నెలో రక్షణ, రోబోటిక్స్ హబ్

సాగర్ డిఫెన్స్ వ్యవస్థాపకుడు కెప్టెన్ నికుంజ్ పరాశర్‌తోనూ మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. పూణే లిక్విడ్ రోబోటిక్స్ మోడల్‌ను అనుసరించి నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెను ఇండో-పసిఫిక్ ప్రాంతానికి ఎక్స్‌పోర్ట్ హబ్‌గా అభివృద్ధి చేయాలని మంత్రి ప్రతిపాదించారు. ఐఐటీ తిరుపతి, ఆంధ్రా యూనివర్సిటీలతో కలిసి మారిటైమ్ అటానమీ, రోబోటిక్స్ స్కిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈస్టర్న్ నేవల్ కమాండ్, కోస్ట్ గార్డ్ కోసం మానవరహిత నౌకల ట్రయల్స్, మెయింటెనెన్స్ కోసం జువ్వలదిన్నెను కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. నెల్లూరు ప్రాంతానికి టైర్-2 సప్లయర్లను తీసుకురావాలని, స్థానిక మత్స్యకార యువతకు ఉపాధి కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని నికుంజ్ పరాశర్ తెలిపారు.



మన దేశాన్ని అర్థం చేసుకోవడానికి యోగా ఒక ప్రధాన మార్గంగా మారింది : ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ప్రపంచంలోని ఎంతోమంది అగ్రనేతలను నేను చూశాను. 'నా భార్య ఏడాదికి ఒకసారి భారత్ వెళ్తుంది, యోగా నేర్చుకుంటుంది, ఇక్కడికి వచ్చి నేర్పిస్తుంది' అని కొందరు చెప్తారు. 'నా కుమార్తె యోగా నేర్చుకుంటోంది, యోగా కోసమే తనను తాను అంకితం చేసుకుంది' అని మరికొందరు చెబుతుంటారు. ప్రపంచంలోని పెద్ద దేశాధినేతల కుటుంబాల్లో ఎవరో ఒకరు కచ్చితంగా యోగాతో మమేకమై కనిపిస్తున్నారు. ఖతార్ రాజకుటుంబం కావచ్చు లేదా ఇతర రాజకుటుంబాలు కావచ్చు. యోగా పట్ల పూర్తిగా అంకితభావంతో ఉన్నాయి. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఎంతగా విస్తరించిందో యోగా చూపిస్తుంది. ప్రపంచం భారతదేశాన్ని తెలుసుకోవడానికి యోగా ఒక ముఖద్వారంగా మారిందని అనిపిస్తుంది. యోగాను ప్రోత్సహించిన ఎందరో వ్యక్తులను సేవలను గుర్తించి, వారి ప్రతిష్టను మరింత పెంచుతూ పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది." భారతదేశ ప్రాచీన జ్ఞానాన్ని, ఆధునిక పరిశోధనలను యావత్ మానవాళితో పంచుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇ-ఆయుష్ వీసా సహాయంతో భారతదేశపు సంప్రదాయ వైద్యం ప్రజలకు సులభంగా అందుబాటులోకి రావడం, ఆయుష్ ఉత్పత్తుల ఎగుమతులు పెరగడం, యోగా ప్రభావం ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని అన్నారు. "ఆయుర్వేదం, ఆయుర్వేద ఆధారిత పేటెంట్లకు సంబంధించిన పరిశోధనలను మేము ప్రోత్సహించాం. దాని ఫలితాలను కూడా ఈ రోజు మనం చూస్తున్నాం. భారతదేశం నుంచి ఆయుష్, మూలికా ఉత్పత్తుల ఎగుమతులు క్రమంగా పెరుగుతున్నాయి. విదేశాల నుంచి చికిత్స కోసం భారతదేశానికి వచ్చే ప్రజలకు సులభతరం చేస్తూ ప్రభుత్వం ఇ-ఆయుష్ వీసా సౌకర్యాన్ని ప్రారంభించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గ్లోబల్ ట్రెడిషనల్ మెడిసిన్ సెంటర్‌ను జామ్‌నగర్‌లో ఏర్పాటైంది" అని ప్రధాని మోదీ అన్నారు. "స్వామి వివేకానంద వంటి మహనీయుల నుంచి పొందిన స్ఫూర్తి 'ప్రశాంతి కుటీరం' వంటి సంస్థల స్థాపనకు దారితీసింది. ఇక్కడ యోగాను సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్యమం ప్రారంభం కావడమే కాకుండా, ఆధునిక విజ్ఞాన శాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన పరీక్షలతో కూడిన పరిశోధనలు కూడా జరిగాయి. ఒత్తిడి, జీవనశైలి సంబంధిత వ్యాధులకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించే దిశగా ఇక్కడ జరిగిన పరిశోధనలు ప్రపంచం మొత్తానికి ఎంతో మేలు చేశాయి. ఒక దేశాన్ని విజయ శిఖరాలకు చేర్చాలంటే అంకితభావం, సామర్థ్యం, క్రమశిక్షణ కలిగిన పౌరులు అవసరమని హెచ్.వి. శేషాద్రి గుర్తించారు. అటువంటి వ్యక్తులను తీర్చిదిద్దడానికే ఆయన తన జీవితాన్ని ధారపోశారు. వ్యక్తి వికాసం ద్వారా దేశ నిర్మాణం అవుతుందని భావించిన ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు." అని అన్నారు.

బెంగళూరులో నమ్మ మెట్రో పింక్ లైన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ



అనంతరం బెంగళూరు వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెట్రో పింక్ లైన్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. కాలేన అగ్రహార నుంచి తావరెకెరె వరకు దాదాపు 3 వేల 470 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ మార్గాన్ని ప్రధాని జాతికి అంకితం చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి దీకే శివకుమార్‌తో కలిసి జెండా ఊపి ఈ మెట్రో సేవలను ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ సుధా యాదవ్, ఎంపీ తేజస్వీ సూర్య, మంత్రి కేబీ గౌడ తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ స్వయంగా టికెట్ కొనుగోలు చేసి, దీకే శివకుమార్‌తో కలిసి మెట్రో రైలులో ప్రయాణించారు.

ఎల్‌నినోతో హెల్త్ ఎమర్జెన్సీ.. భారత్‌కు డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వడగాలులు, కరవు, అంటువ్యాధులు, ఆహార కొరత వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) హెచ్చరించింది. ఈ ముప్పును దృష్టిలో ఉంచుకుని అత్యున్నత స్థాయి అత్యవసర స్పందనను ప్రారంభించింది. భారత్‌ను అధిక లేదా అత్యధిక ఆరోగ్య ముప్పు ఎదుర్కొనే దేశాల జాబితాలో చేర్చింది. దక్షిణాసియాలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్న నేపథ్యంలో ముందస్తు సన్నద్ధత అవసరమని స్పష్టం చేసింది.

అత్యున

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక

కెమిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి సమస్యలను వివరించిన మేడ్చల్ జిల్లా కెమిస్టుల ప్రతినిధులు





హైదరాబాద్ మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 13 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):

మేడ్చల్ జిల్లా అసోసియేషన్ పరిధిలోని కెమిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నీ కలిసి వినతిపత్రం అందజేసి, సమస్యలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా పరిధిలోని కెమిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, సంబంధిత శాఖల నుంచి ఎదురవుతున్న ఆచరణాత్మక ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కెమిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని ప్రతినిధి బృందం కోరింది.కెమిస్టుల సమస్యలను మంత్రి నీ వివరించడంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని, వారి తరపున సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందిస్తూ, కెమిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, త్వరలోనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కెమిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చూపిన చొరవ పట్ల మేడ్చల్ జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ శర్మ, కార్యదర్శి లేగ తిరుమల రెడ్డి, కోశాధికారి నాగరాజు , వివిధ ప్రాంతాలకు చెందిన జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.కెమిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగుతూ, ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేస్తామని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా NALSA DAWN పథకంపై అవగాహన కార్యక్రమం

(సంగారెడ్డి మండలం) నవంబర్ 13: ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

బాలల హక్కులు, వారి రక్షణ, భద్రత మరియు సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు జెడ్పీహెచ్ఎస్, భేల్ పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఛీూూూూ) అమలు చేస్తున్న ణూూఔచీ (ణతీబస్త్ర ూూఘుతీవఅవంం ఘఅఽ ఔవశ్రీశ్రీఅవంం ఛీుఙఅస్త్రఘ్అశీఅ టశీతీ ఘ ణతీబస్త్ర-ళీతీవవ ×అఽఘు) ూూఎష్ట్రవఎవ, 2025 గురించి విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వాటి ప్రభావం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసం మరియు భవిష్యత్తుపై ఎలా ఉంటుందో వివరించారు.విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగానికి గురవుతున్నట్లు గమనించినప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అవసరమైన సహాయం పొందాలని తెలిపారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అలాగే, బాలల హక్కులు, బాలలపై జరిగే హింస, లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు వంటి సామాజిక సమస్యల గురించి అవగాహన కల్పించారు. ప్రతి బాలుడు, బాలికకు విద్య, ఆరోగ్యం, రక్షణ మరియు గౌరవప్రదమైన జీవితం పొందే హక్కు ఉందని తెలియజేశారు.బాలలు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం మరియు న్యాయ సేవల గురించి కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మండల విద్యాధికారి (వీజూూ), పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి ప్రియదర్శిని గారు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా బాలల హక్కులు,



భద్రత, సంక్షేమం మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సందేశాన్ని అందించారు.

సోనియాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా సినిమా నిర్మిస్తా జగ్గారెడ్డి


– వచ్చే ఏడాది డిసెంబర్ 9నాటికి సినిమాను విడుదల చేస్తా..

– గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో వెల్లడి

(సంగారెడ్డి మండలం) నవంబర్ 13: ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడే తండ్రి మరణిస్తే ఆ కుటుంబంలో తల్లి పడే కష్టాలు, బాధలు ఎలా ఉంటాయో తనకు తెలుసని, ఆ విషయాలను తన తల్లి జీవితం ద్వారా స్వయంగా తెలుసుకున్నానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి అన్నారు. అందుకే కాంగ్రెస్ అగ్రనేత, మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జీవిత ప్రయాణం ఆధారంగా సినిమా నిర్మించాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. వచ్చే ఏడాది డిసెంబర్ 9వ తేదీ నాటికి ఈ సినిమాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సినిమా నిర్మాణానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తనకు సన్నిహితంగా ఉన్న మంత్రులతో చర్చించనున్నట్లు చెప్పారు. సినిమాలో తన నిజజీవిత పాత్ర కూడా సుమారు ఐదు నిమిషాల పాటు ఉంటుందని వెల్లడించారు.

గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ, సోనియాగాంధీ తన జీవిత ప్రయాణంలోని అనేక ముఖ్యమైన సంఘటనలు, అనుభవాలను పుస్తక రూపంలో ప్రజల ముందుకు తీసుకువచ్చారని తెలిపారు. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల ఆశయాలు, ఆదర్శాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీని నడిపిస్తూ, ప్రజాసేవకు అంకితమైన గొప్ప చరిత్ర సోనియాగాంధీదని కొనియాడారు.దేశంలో ప్రతి మహిళను తల్లిగా గౌరవించాలని ప్రసంగించే ఆర్ఎస్ఎస్ నాయకులు, సోనియాగాంధీ విషయంలో మాత్రం విమర్శలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇదేనా వారి సిద్ధాంతమని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ గురించి మనం గౌరవంగా మాట్లాడుకోవాలని, తెలంగాణ ప్రజలుగా ఆమె చేసిన త్యాగాన్ని గుర్తుంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మనమే సోనియాగాంధీ గురించి గొప్పగా రాసుకోవాలని, ఆమె సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని అభిప్రాయపడ్డారు.మూడు సార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పటికీ, వ్యక్తిగత పదవుల కంటే దేశ ప్రయోజనాలు, పార్టీ భవిష్యత్తు ముఖ్యమని భావించి సోనియాగాంధీ ఆ అవకాశాలను తిరస్కరించారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. ఆమె చొరవతోనే పీవీ నరసింహారావు, డాక్టర్ మన్మోహన్ సింగ్ వంటి నాయకులు ప్రధానమంత్రులుగా బాధ్యతలు చేపట్టారని పేర్కొన్నారు. అలాగే వైఎస్ రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంటి నాయకులు ముఖ్యమంత్రులుగా ఎదగడంలో సోనియాగాంధీ పాత్ర, రాజకీయ నిర్ణయాలు కీలకంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు.



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో సోనియాగాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, ఆమె చేసిన సేవలను గుర్తించకుండా రాజకీయ విమర్శలు చేయడం సరికాదని అన్నారు. టీఆర్ఎస్ నేతలు ఈ విషయాలను అర్థం చేసుకోవాలని సూచించారు. మంచి కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన బోయినపల్లి వినోద్ కుమార్ సైతం ఇలాంటి చౌకబారు రాజకీయ విమర్శలకు పాల్పడటం తగదని హితవు పలికారు.సోనియాగాంధీ వ్యక్తిత్వం, ఆమె రాజకీయ ప్రస్థానం, దేశానికి మరియు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను ప్రజలకు వివరించే ఉద్దేశంతోనే ఈ సినిమా నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. ఇక కంగనా రనౌత్ విషయంలో స్పందిస్తూ, ఆమె నాయకురాలు కాదని, ఒక నటిగా మాత్రమే చూడాలని వ్యాఖ్యానించారు.సోనియాగాంధీ జీవితంలోని త్యాగం, సేవ, రాజకీయ ప్రస్థానం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆమె పాత్రను భావితరాలకు తెలియజేయడమే ఈ సినిమా ప్రధాన ఉద్దేశమని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

కుటుంబ సమేతంగా నాగుల చవితి పూజలు నిర్వహించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, నవంబర్ 13 : ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్,పి.ఎం.నాయుడు.

నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు కుటుంబ సభ్యులతో కలిసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్ట వద్ద పాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రకృతి, సమస్త జీవరాశుల పట్ల గౌరవం చూపడం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో అంతర్భాగమని పేర్కొన్నారు. నాగదేవత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా కలగాలని ఆకాంక్షించారు.

తెలంగాణ మహిళా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన గంగుల అంజలి యాదవ్‌కు కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు



కుత్బుల్లాపూర్. నవంబర్.13 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన గంగుల అంజలి యాదవ్ నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి గంగుల అంజలి యాదవ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే, పార్టీ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ ముందుకు సాగాలని సూచించారు.అనంతరం, నల్గొండ జిల్లా మిర్యాలగూడలో గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించనున్న సర్దార్ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తన చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపురం డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి , పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ నవంబర్ 13(ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు లి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ధాన్యం కొనుగోలు, రైతులు, వ్యవసాయం, చేయూత పెన్షన్ లు, ఎల్ నినో ప్రభావం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నివారణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు..... ఈ సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని, రైతుల ధాన్యం కొనుగోలు, బియ్యం ధరలు, ఎల్ నినో ప్రభావంతో వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ తదితర రంగాల్లో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ముందస్తు ప్రణాళికతో అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మల్కాపూర్ శివారులో తాజ్ దాభా-02 ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



(సంగారెడ్డి మండలం) నవంబర్ 13 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి నియోజకవర్గంలోని మల్కాపూర్ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన తాజ్ దాభా-02ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాభా నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను ఘనంగా సన్మానించారు.

వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని చింత ప్రభాకర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎస్.కె. రషీద్, జీవీ శ్రీనివాస్, కసిని శ్రీకాంత్, విఠల్, అజీమ్, చిన్న, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపి వివేకానంద్



కుత్బుల్లాపూర్. నవంబర్.13 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సర్కిల్ పరిధిలోని కొంపల్లిలో శ్రీశ్రీశ్రీ హరహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని హిల్ కౌంటీలో కోలన్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హౌసింగ్ బోర్డు చిన్న చెరువు కట్ట నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ నవంబర్ 13 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)
మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో ఉన్న చిన్న చెరువుపై చేపట్టిన చెరువు కట్ట నిర్మాణ పనులను ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు...ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు...ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని, చెరువు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.



నిడమనూరు మండలం నవంబర్ 13 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)
నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు, నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన ఆకారపు నరేందర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.88,500/- విలువైన చెక్కును నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ విజయకుమార్ గౌడ్ అందజేశారు.
ఈ సందర్భంగా నర్సింగ్ విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ, పేద మరియు నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల విషయంలో అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో నర్సింగ్ శ్రీనివాస్, బత్తిని వెంకన్న, నర్సింగ్ జానయ్య, పాములూరి వెంకట్ చారి, పాములూరి నరసింహ చారి, బొల్లేపల్లి సతీష్, అదిముల జానీ, నర్సింగ్ రాములు, పోతులూరి తదితరులు పాల్గొన్నారు.ప్రజా సేవే లక్ష్యం పేదల సంక్షేమమే ధ్యేయం

డా. ఏఎస్ రావు నగర్‌లో పార్కులు, క్రీడా సదుపాయాల అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన





హైదరాబాద్ మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 13 : (ప్రజా న్యూస్ నెట్‌వర్క్)
ఉప్పల్ నియోజకవర్గం డా ఏఎస్ రావు నగర్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, చిన్నారులకు ఆటస్థలాలు, యువతకు వ్యాయామ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మొత్తం రూ.1.45 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలు . థీమ్ పార్క్, ఓపెన్ జిమ్, ఇపిడిఏం ఫ్లోరింగ్,రూ.17.50 లక్షలు.టిఎస్ఐఐసి గ్రౌండ్ ఓపెన్ జిమ్, వైన్ లింక్ ఫెన్సింగ్ రూ.36 లక్షలు.హాన్స్ అవెన్యూ పార్క్ ఓపెన్ జిమ్, చిన్నారుల ఆట పరికరాలు, కాంపౌండ్ వాల్ గ్రిల్,రూ.23 లక్షలు.విరాట్ నగర్ కాలనీ,వాకింగ్ పాత్‌వే, ఆట పరికరాలు,రూ.6.50 లక్షలు.శ్రీనగర్ కాలనీ పార్క్ ఓపెన్ జిమ్, చిన్నారుల ఆట పరికరాలు,రూ.22.50 లక్షలు.బీజేఆర్ కాలనీ,బీజేఆర్ జంక్షన్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు సీసీ రోడ్డు నిర్మాణం,రూ.40 లక్షలు. ఈ అభివృద్ధి పనుల ద్వారా స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, వ్యాయామ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. చిన్నారులకు సురక్షితమైన ఆట స్థలాలు కల్పించడంతో పాటు కాలనీల్లో రహదారి సదుపాయాలు మెరుగుపడనున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనందొరికిన రూ.1,55,900 నగదు, విలువైన పత్రాలను పోలీసులకు అప్పగించిన వ్యక్తి....

విశాఖపట్నం, నవంబర్ 13 : ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం.నాయుడు.
నిజాయితీ, నైతిక విలువలు సమాజంలో ఇంకా సజీవంగా ఉన్నాయని నిరూపిస్తూ, తనకు దొరికిన రూ.1,55,900 నగదుతో పాటు విలువైన పత్రాలను ఎటువంటి స్వార్థం లేకుండా పోలీసులకు అప్పగించి గోరు వీరభద్రరావు అనే వ్యక్తి ఆదర్శంగా నిలిచారు.వివరాల్లోకి వెళితే, గాజువాకలోని కనితి రోడ్డులో నివాసం ఉంటూ బైక్ సీట్ కవర్లు కుట్టే వృత్తి ద్వారా జీవనం సాగిస్తున్న గోరు వీరభద్రరావు, తండ్రి సూర్యనారాయణ, వయస్సు సుమారు 50 సంవత్సరాలు, ఈరోజు (13.11.2026) ఉదయం కాలకృత్యాల నిమిత్తం వెళ్తుండగా సీఎంఆర్ సెంటర్ ఎదురుగా ఒక బ్యాగు కనిపించింది.
ఆ బ్యాగును పరిశీలించగా అందులో రూ.1,55,900 నగదుతో పాటు కొన్ని ముఖ్యమైన పత్రాలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ఎలాంటి స్వార్థానికి తావివ్వకుండా ఆ బ్యాగును గాజువాక పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసులకు అప్పగించారు.
వెంటనే స్పందించిన గాజువాక పోలీసులు బ్యాగులో లభించిన పత్రాల ఆధారంగా విచారణ చేపట్టి, ఆ బ్యాగు సాయికిషోర్ అనే ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగికి చెందినదిగా గుర్తించారు. అనంతరం సాయికిషోర్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, ఆయన గుర్తింపు వివరాలు మరియు



సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, బ్యాగు ఆయనదేనని నిర్ధారించిన తరువాత అందులోని పూర్తి నగదు రూ.1,55,900 మరియు విలువైన పత్రాలను ఆయనకు తిరిగి అప్పగించడం జరిగింది.

చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్ బ్యాంకు అధికారులు, చిట్ ఫండ్ మేనేజర్లు, న్యాయవాదులతో సమన్వయ సమావేశం





(సంగారెడ్డి మండలం) నవంబర్ 13 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..
సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు, రాబోయే 2026 నవంబర్ 21వ తేదీన సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ (చీ×ూ) కేసుల పరిష్కారం కోసం నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్ నేపథ్యంలో బ్యాంకు అధికారులతో, చిట్ ఫండ్ సంస్థల మేనేజర్లతో పాటు బ్యాంకులు మరియు చిట్ ఫండ్ సంస్థల తరఫున హాజరయ్యే స్టాండింగ్ కౌన్సిల్స్‌తో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కార్యదర్శి గారు మాట్లాడుతూ, చెక్ బౌన్స్ కేసులను కోర్టులలో సుదీర్ఘంగా కొనసాగించకుండా, ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో రాజీ మార్గంలో పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక చక్కని వేదిక అని తెలిపారు.బ్యాంకులు మరియు చిట్ ఫండ్ సంస్థలకు సంబంధించిన పెండింగ్ సెక్షన్ 138 చీ× ూ కేసులను గుర్తించి, ఆయా కేసుల్లో ఫిర్యాదుదారులు మరియు ప్రతివాదుల మధ్య రాజీ కుదిరేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతం కావడానికి బ్యాంకు అధికారులు, చిట్ ఫండ్ మేనేజర్లు మరియు వారి న్యాయవాదులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, కేసులకు సంబంధించిన వివరాలను ముందుగానే పరిశీలించి, రాజీకి అవకాశం ఉన్న కేసులను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.అలాగే, లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల ఇరుపక్షాలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని, న్యాయస్థానాలపై పెండింగ్ కేసుల భారం తగ్గుతుందని వివరించారు.నవంబర్ 21, 2026న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను విజయవంతం చేసి, అధిక సంఖ్యలో చెక్ బౌన్స్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీమతి బి. సౌజన్య గారు కోరారు.

క్రిస్మస్ కానుక రూ.50 వేలకు పెంచాలి!

- నవంబర్ 25లోపే చర్చిలకు నిధులు విడుదల చేయాలి! - ప్రభుత్వానికి బిషప్ దుర్గం ప్రభాకర్ విజ్ఞప్తి!





సూర్యాపేట రూరల్, నవంబర్ 13, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :

క్రిస్మస్ పండుగకు చర్చిల వైట్‌వాష్, లైటింగ్ డెకరేషన్ కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని రూ.30 వేల నుంచి రూ.50 వేలకు పెంచి, నవంబర్ 25లోపే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. కేసారం గ్రామంలోని బెతెస్డ ప్రార్థనా మందిరంలో నిర్వహించిన పాస్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది నిధులు జనవరిలో విడుదల కావడంతో క్రిస్మస్ పండుగకు ఉపయోగపడలేదని తెలిపారు. ఈసారి ముందుగానే నిధులు అందించి రాష్ట్రంలోని క్రైస్తవులు క్రిస్మస్‌ను సంతోషంగా జరుపుకునేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెన్నార్ కంపెనీ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ ఘన విజయం

– బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబుపై సీఐటీయూ జిల్లా నేత వి. ప్రవీణ్ కుమార్ గెలుపు

– కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తాం బీరం మల్లేశం





(సంగారెడ్డి మండలం) నవంబర్ 13 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సదాశివపేట సమీపంలోని చందాపూర్‌లో ఉన్న పెన్నార్ కంపెనీలో గురువారం నిర్వహించిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ ఘన విజయం సాధించింది. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబుపై సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ విజయం సాధించారు. కంపెనీలో మొత్తం 92 ఓట్లు ఉండగా, జరిగిన ఎన్నికల్లో సీఐటీయూకు 47 ఓట్లు, బీఆర్‌టీయూకు 45 ఓట్లు లభించాయి. కేవలం రెండు ఓట్ల మెజారిటీతో సీఐటీయూ విజయం సాధించడం విశేషం.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, పెన్నార్ కంపెనీ గౌరవాధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ.. పెన్నార్ కంపెనీ కార్మికులు నీతి, నిజాయితీకి, కార్మిక సంక్షేమానికి కట్టుబడి పనిచేసే సీఐటీయూపై నమ్మకం ఉంచి విజయం అందించడం అభినందనీయమన్నారు. కార్మికులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని, కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు.బీఆర్‌టీయూ నాయకత్వం ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, రాజకీయ ఒత్తిళ్లు తీసుకొచ్చినా పెన్నార్ కంపెనీ కార్మికులు న్యాయం, నిజాయితీకి పట్టం కట్టి సీఐటీయూను గెలిపించడం శుభపరిణామమని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ నాయకత్వం కార్మికులపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేసినప్పటికీ, సీఐటీయూపై విశ్వాసం ఉంచి ఓటు వేసిన కార్మికులకు విప్లవ జేజేలు పలికారు. ఈ విజయాన్ని సీఐటీయూ విజయంగా మాత్రమే కాకుండా పెన్నార్ కంపెనీ కార్మికుల విజయంగా అభివర్ణిస్తూ, ఈ గెలుపును కార్మికులందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన యూనియన్ అధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు సహకారంతో పెన్నార్ కంపెనీలో కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మికులకు మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇతర హక్కులు కల్పించేలా మంచి వేతన ఒప్పందం సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి కార్మికుడికి, నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, మల్లేశం చారి, మూర్తి, నాగరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ హనుమసాయి నగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ.45 లక్షల నిధులు

- కమ్యూనిటీ హాల్ నిర్మాణం, బోర్, ఇతర మౌలిక సదుపాయాలు నిధుల

మంజూరు పత్రాలను అందచేసిన పరమేశ్వర్ రెడ్డి



హైదరాబాద్ మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 13 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

ఉప్పల్ హనుమసాయి నగర్ వాసులకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ హనుమసాయి నగర్ వాసులకు మంచి రోజులు వచ్చాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఇచ్చిన మాట నిలుపుకున్నారు.హనుమసాయి నగర్ వాసులకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఏకంగా రూ.45 లక్షల నిధులను మంజూరు చేయించారు బోర్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. కాలనీ వాసులకు శుక్రవారం పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందచేశారు.కార్యక్రమంలో దుబ్బ లక్ష్మా రెడ్డి,హనుమసాయి నగర్ అధ్యక్షులు కంచమీద శ్రీనివాస్, కట్ట కృష్ణ రెడ్డి,షమీర్పేట్ హనుమంత్ రెడ్డి,పూజల లక్ష్మణ్,షమీర్పేట్ వినోద్ రెడ్డి ,గోపాల్,అన్వర్ పాషా, నర్సింహా, మంద సుమన్, మురళి, శేఖర్, కట్ట శ్రీశైలం, మల్లేష్, శివారెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, రమేష్, రంగనాయక్, రాజు, వెంకటేష్, గణేష్, సురేష్, మౌలాలి, శ్రీను సేతు తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాసం సందర్భంగా బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో 3వ రోజు పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ నవంబర్ 13 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 41 రోజుల ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది...ఈ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి లి పాల్గొని అయ్యప్ప స్వాములకు స్వయంగా అన్నప్రసాదాన్ని వితరణ చేశారు...ఈరోజు సుమారు 3,500 మంది అయ్యప్ప స్వాములు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.కార్తీకమాసంలో అయ్యప్ప స్వాములకు సేవ చేసే అవకాశం కల్పించడం ఎంతో సంతోషకరమని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 41 రోజుల పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు...భక్తి, సేవాభావంతో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది...

కార్తీక మాసం సందర్భంగా శివాలయం వద్ద పారిశుధ్య, విద్యుత్ దీపాల ఏర్పాటు



నిడమనూర్ మండలం నవంబర్ 13 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

నిడమనూరు: పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నిడమనూరు గ్రామంలోని శివాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామ సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్ దగ్గరుండి ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు.పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ ఆలయ పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డి, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి శుభ్రం చేయించారు. భక్తుల రాకపోకలకు ఆటంకంగా ఉన్న రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించి, రహదారిని చదును చేయించారు. అలాగే, తెల్లవారుజామున మరియు రాత్రి వేళల్లో ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో, రహదారి వెంట ప్రత్యేక విద్యుత్ దీపాలను (లైటింగ్) ఏర్పాటు చేయించారు. కార్తీక మాసంలో భక్తులు ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

108 సేవలను వినియోగించుకోండి!

గర్భిణులకు 102 అమ్మ ఒడి సేవలు!

అంబులెన్స్‌ను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్!



చిన్నంబావి మండలం, నవంబర్ 13, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, మండల ప్రతినిధి భాను ప్రకాష్ :

చిన్నంబావి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కే. రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో మందులు, ఆక్సిజన్, వైద్య పరికరాలు, రికార్డులను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలను, గర్భిణులు ఆసుపత్రికి వెళ్లేందుకు, తిరిగి ఇంటికి చేరేందుకు 102 అమ్మ ఒడి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, టెక్నీషియన్ నరేందర్, పైలెట్ రవి పాల్గొన్నారు

బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు





త్రిపురారం మండలం నవంబర్ 13 ప్రజా న్యూస్ నెట్వర్క్ రిపోర్టర్ గాసిరాం

త్రిపురారం మండలం, గుంటిపల్లి అన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు రాగం వెంకన్న యాదవ్ గారు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారన్న విషయాన్ని తెలుసుకొని వారిని పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో బైరం లక్ష్మి కృష్ణ, అనుముల శ్యామ్ సుందర్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు, అనుముల సుధాకర్ రెడ్డి, దస్తగిరి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి రామలింగయ్య, సత్తయ్య గౌడ్, మహిళ నాయకురాలు వనజ,ఇరిగి నాగయ్య, నర్సింహా, అనిల్, శలికంటి శంకర్, గంగయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా భారత రాజ్యాంగం బహుజన ఐక్యత కరపత్రం ఆవిష్కరణ.

– బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ్రాట్ గోవర్ధన్.






ప్రజా న్యూస్ నవంబర్ 13 అందోల్ ప్రతినిధి మహమ్మద్ ఆబేద్)

పోతుల బొగుడలో అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ గారి చేతుల మీదుగా డిసెంబర్ /08/12/2026 సంగారెడ్డి లోనీ అంబేద్కర్ భావన్లో "భారత రాజ్యాగం బహుజనుల ఐక్యత కై " నిర్వహించే సభకు సంబశీదించిన కరపత్రం అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా తన సొంత గ్రామం పోతుల బొగుడలో నివాసం లో విడుదల చేయడం జరిగింది ఇటీ కార్యక్రమని ఉదేశించి మాట్లాడారు జిల్లా వ్యాప్తంగా ఉన్న మేధావులు రచయితలు, కవులు అంబేద్కర్ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నిర్వకులు "బహుజన సాహిత్య అకాడమి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ్రాట్ గోవర్ధన్ "బహుజన చైతన్య సమితి "వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎర్రారం దేవదాస్ &మరియు నక్క సూర్య కుమార్ అడ్వకేట్ కాశపాక ఇమ్మయ్య ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ నెంబర్ సంగారెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం ఎప్పటికి పూర్తి? వర్షం వస్తే గ్రామాలకు దారేది?

- మట్టి సేకరణ పూర్తయినా కదలని పనులు.. ప్రమాదంలో పలు గ్రామాల రాకపోకలు!

- 10 కిలోమీటర్లు చుట్టూ తిరగాల్సిన దుస్థితి.. విద్యార్థులు, రైతుల అవస్థలు!



మోతే మండలం, నవంబర్ 13, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, మండల ప్రతినిధి యల్లారెడ్డి

మామిళ్లగూడెంవిపులాపురం ప్రధాన రహదారిపై వంతెన నిర్మాణం నిలిచిపోవడంతో పలు గ్రామాల ప్రజలకు రాకపోకలు భారంగా మారాయి. లోలెవల్‌లో ఉన్న ఈ వంతెనపై కొద్దిపాటి వర్షానికే వరద నీరు ప్రవహించి రహదారి మూసుకుపోతోంది. వంతెన ఎత్తు పెంపునకు ప్రతిపాదనలు పంపి మట్టి సేకరణ పూర్తిచేసినా నిర్మాణ పనులు మాత్రం ముందుకు సాగడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉర్లుగొండ, విపులాపురం, రాంపురం తండా, నాగయ్యగూడెం, అన్నారంగూడెం గ్రామాల ప్రజలు వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోయి సుమారు 10 కిలోమీటర్లు చుట్టూ తిరిగి హైవే చేరాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, రైతులు పొలాలకు చేరుకోవడానికి, పంట ఉత్పత్తులను తరలించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వంతెన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అందోల్ అంబేద్కర్ సంఘం అద్దంలా మారుస్తా

- అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తాలూకా లక్ష్మణ్.







ప్రజా న్యూస్ నవంబర్ 13 ఆందోల్ ప్రతినిధి ((మహమ్మద్ ఆబేద్))

అందోల్ అంబేద్కర్ సంఘాన్ని అద్దంలా తీర్చిదిద్దుతానని అధ్యక్షులు తాలుక లక్ష్మణ అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న పుట్టినరోజు వేడుకలకు మరియు చిన్నచిన్న ఇంట్లో జరుపుకునే శుభకార్యాలకు ఇది మినీ ఫంక్షన్ హాల్ నామకరణం చేస్తామని అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. నా పదవీకాలం ఉన్నంతవరకు ఈ అంబేద్కర్ సంఘం ఒక అద్దంలా మార్చడమే నా యొక్క లక్ష్యం అని ఆయన అన్నారు.మన కాలనీలో ఎవరికైనా సమస్య వస్తే ఒక పెద్ద కొడుకుల వారి సమస్యలు నా సమస్య అనుకోని సమస్య తీర్చడమే నా లక్ష్యం అని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తాలూకా లక్ష్మణ్ అన్నారు . ఈ కార్యక్రమంలో తుపురపు సత్తయ్య, ఉషయ్య, కిష్టయ్య, అడివయ్యా, దానయ్య, పాపయ్య, కిష్టయ్య, వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

తుని నియోజకవర్గంలో టీడీపీలో చేరిన 30 కుటుంబాలు

- వెలమకొత్తూరు, కాకరాపల్లిలో పార్టీలో చేరిన నాయకులకు కండువాలు కప్పి ఆహ్వానించిన యనమల రాజేష్

తుని, నవంబర్ 13 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:
తుని నియోజకవర్గంలోని వెలమకొత్తూరు, కాకరాపల్లి గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో మొత్తం 30 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వెలమకొత్తూరులో సర్పంచ్ అభ్యర్థి తమరాన వీరమణి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో రొంగలి రాము, రొంగలి ప్రసాద్, సింగంపల్లి శ్రీను, చప్పా కన్నాజీతో పాటు పది కుటుంబాలు టీడీపీ సభ్యత్వం స్వీకరించాయి. సీనియర్ నేత యనమల రాజేష్ పర్యవేక్షణలో, మండల టీడీపీ అధ్యక్షుడు చింతనీడి అబ్బాయి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ విప్ యనమల దివ్య సమక్షంలో యనమల రాజేష్ వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు తామరాన వరలక్ష్మీ రామకృష్ణ, బోజంకి అప్పారావు పాల్గొన్నారు. కోటనందూరు మండలం కాకరాపల్లిలో గ్రామ టీడీపీ సీనియర్ నేత వాసం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మరో చేరికల కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్ యనమల దివ్య సమక్షంలో ఏసు నాయకత్వంలో 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. యనమల రాజేష్ వారికి పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అంగుళూరి భాస్కరరావు, ప్రభాకరరావు, నేతల రమణ, కుంచే మంగరాజు, బోడపాటి లోవరాజు, బోడపాటి శ్రీను, ఏలేటి చంటి, నేతల మంగరాజు, నేతల రామకృష్ణ, నేతల నాని, నేతల చంటి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సామినీడి కృష్ణార్జున, కనిగిరి త్రిమూర్తులు, అల్లూరి రాజు, వాసం రమణ, వాసం గణేష్, వాసం సత్తిబాబు, వాసం గోవిందు, సంపెంగ శివ తదితరులు పాల్గొన్నారు.





400 కుటుంబాలకు బియ్యం ఇవ్వాలని స్థానికుల నిరసన

- పోసినవారి వీధిలో 114 కుటుంబాలకే పంపిణీపై అభ్యంతరం..

- ఉన్నతాధికారుల జాబితా ప్రకారమే ఇస్తున్నామని తహసీల్దార్ వివరణ





పాయకరావుపేట, నవంబర్ 13 ప్రజా న్యూస్ నెట్వర్క్:

పాయకరావుపేట పట్టణంలోని పోసినవారి వీధిలో బియ్యం పంపిణీ సందర్భంగా స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో వ్యూవర్స్ సొసైటీ పరిధికి మంజూరైన సహాయ బియ్యాన్ని 114 కుటుంబాలకే పంపిణీ చేయడానికి అధికారులు సిద్ధం కావడంతో నిరసన తెలిపారు. ఈ ప్రాంతంలో సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్నాయని, ఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. ఎన్నో ఏళ్లుగా అందరూ కలిసిమెలిసి జీవిస్తున్నామని, బియ్యం పంపిణీలో కుటుంబాల మధ్య తేడాలు చూపించడం సరికాదని పేర్కొన్నారు. మొత్తం 400 కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయాలని, లేనిపక్షంలో పంపిణీని నిలిపివేయాలని కోరుతూ బియ్యం పంపిణీ వాహనం వద్ద నిరసన తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్ ఉమామహేశ్వరరావు స్పందిస్తూ.. వ్యూవర్స్ కమ్యూనిటీకి చెందిన 114 మంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయాలని ఆదేశాలు అందాయని తెలిపారు. ఉన్నతాధికారులు పంపిన జాబితా ప్రకారమే పంపిణీ చేపడుతున్నట్లు వివరించారు. జాబితాలో పేర్లు లేని కుటుంబాలు సంబంధిత వివరాలను తమకు అందజేస్తే, సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తహసీల్దార్ తెలిపారు.

బీరప్పగడ్డ డివిజన్‌లో అభివృద్ధి పనులకు మోక్షం

- ఇంద్రానగర్, జాహిద్ నగర్ కాలనీల్లో రూ.80 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం

హైదరాబాద్ మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 13 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో బాబా కిరాణా షాప్ వద్ద, అలాగే జాహిద్ నగర్ కాలనీలో పూర్తిగా దెబ్బతిన్న రోడ్ల సమస్యను గుర్తించిన బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి , ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఇంద్రానగర్ కాలనీ రోడ్డు నిర్మాణానికి రూ.26 లక్షలు, జాహిద్ నగర్ కాలనీ రోడ్డు నిర్మాణానికి రూ.54 లక్షలు, మొత్తం రూ.80 లక్షల నిధులను మంజూరు చేయించారు.మంజూరైన ఈ అభివృద్ధి పనులు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాలనీవాసులు కొబ్బరికాయలు కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో పలువురు వచ్చి కొబ్బరికాయలు కొట్టి వెళ్లారే తప్ప పనులు ప్రారంభం కాలేదని, కానీ మందుముల పరమేశ్వర్ రెడ్డి మరియు ఆకిటి ఆగం రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించేలా కృషి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులకు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజాజ్ జగన్నాథ్ గౌడ్, మేడ్చల్‌మల్కాజ్గిరి డీసీసీ నాయకులు శ్రీ బొట్టు రాజేష్, టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి సందీప్ భూషణ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పల్లె రమేష్,అభయాంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్త తాడి సుశీల, సోనూ గౌడ్, శేఖర్, ఎస్సీ సెల్ నాయకులు జంగయ్య, బీరప్పగడ్డ డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీత, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వరి, సంపూర్ణ, మైనారిటీ డివిజన్ అధ్యక్షులు ఫహీమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ విష్ణు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కాలేషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిలు, సుబ్బారావు, రమేష్, గిరి, విజయ్, రిజ్వాన్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం!

- ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన డీసీఎం !

క్యాబిన్‌లో ఇరుక్కుని డ్రైవర్ మృతి.. మునగాల పోలీసుల సహాయక చర్యలు!

మునగాల మండలం, నవంబర్ 13, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :మునగాల మండల కేంద్రంలోని 65వ నంబర్ జాతీయ రహదారి ఫ్లైఓవర్‌పై శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఫ్లైఓవర్‌పై ఆగి ఉన్న లారీని సూర్యాపేట వైపు వెళ్తున్న డీసీఎం వాహనం వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ సిద్ది బసవరాజు (కిష్టప్ప కుమారుడు, పగిడిమర్రి గ్రామం, మహబూబ్‌నగర్ జిల్లా) క్యాబిన్‌లో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మునగాల పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్ మృతదేహాన్ని బయటకు తీసి అంబులెన్స్ ద్వారా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సిన అవసరం మరోసారి స్పష్టమైంది.



కుటుంబ సభ్యులతో కలిసి నాగదేవతకు పూజలు చేసిన చిక్కాల రామారావు

నాగులచవితి సందర్భంగా పెంటకోటలోని చిక్కాల గార్డెన్‌లో

పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు

పాజికరావుపేట, నవంబర్ 13 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:
నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు చిక్కాల రామారావు కుటుంబ సభ్యులతో కలిసి నాగదేవతకు పూజలు నిర్వహించారు.



పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామంలోని చిక్కాల గార్డెన్‌లో పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ.. నాగదేవత ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని, కుటుంబ సభ్యుల మధ్య బంధాలు మరింత బలపడాలని కోరుకున్నారు.

బూరుగడ్డ పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు!

- విద్యార్థుల ప్రసంగాలు, చిత్రలేఖనంతో సందడి!

- చాచా నెహ్రూ జీవితంపై విద్యార్థులకు అవగాహన!



హుజూర్‌నగర్ మండలం, నవంబర్ 13, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :
హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ ఎంపీపీఎస్ పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ప్రసంగాలు, చిత్రలేఖనంతో తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ మాస్కులు, బొమ్మలతో సందడి చేశారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జీవితం, బాలలపై ఆయనకున్న ప్రేమ, బాలల దినోత్సవ ప్రాధాన్యాన్ని ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు శాంత, వెంకటరమణ పాల్గొన్నారు.

మహిళపై దాడి కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు!

- లైంగిక వేధింపుల కేసులో కోర్టు కీలక తీర్పు!

- రూ.2 వేల జరిమానా విధించిన కోదాడ న్యాయస్థానం!

మునగాల మండలం, నవంబర్ 13, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :
మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళపై దాడి, లైంగిక వేధింపుల కేసులో నిందితుడు బొల్లం సింహాద్రికి కోదాడ II అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మహమ్మద్ ఉమర్ రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ నవంబర్ 13న తీర్పు వెలువరించారు. 2020లో నమోదైన ఈ కేసులో సెక్షన్ 354, 354-ూ, 323 సెక్షన్ల కింద విచారణ జరిగింది. నిందితుడికి 354, 354`A సెక్షన్ల కింద రెండేళ్ల చొప్పున జైలు శిక్షతో పాటు ఒక్కో సెక్షన్‌కు రూ.1,000 జరిమానా విధించారు. రెండు శిక్షలు ఏకకాలంలో అమలు కావాలని, జరిమానా చెల్లించకపోతే అదనంగా నెల రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయస్థానం ఆదేశించింది. మహిళలపై నేరాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

